## క్లుప్తంగా

### శాస్త్రోక్తం.. శ్రీవారి కల్యాణం



స్వామి అమ్మవార్ల కల్యాణం చేస్తున్న అర్చకులు

రాపూరు: మండలంలోని పెంచలకోన క్షేత్రంలో శనివారం పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, సుప్రభాతం, పూలంగిసేవ నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్యకల్యాణ మండపంలో కొలువు దీర్చి వివిధ రకాల ఆభరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణలతో కల్యాణం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్ సేవ నిర్వహించారు.

### వాకాడు మండల కన్వీనర్‌గా సుధాకర్ నాయుడు



వాకాడు: వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌గా ఏనుగు సుధాకర్ నాయుడును నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించారని, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తామని సుధాకర్ తెలిపారు.

### వీఆర్‌వోకు గాయాలు

కోట: రోడ్డు ప్రమాదంలో తిన్నెలపూడి వీఆర్వో ఏడుకొండలుకు గాయాలయ్యాయి. ఆయన శనివారం బైక్‌పై నెల్లూరుకు బయల్దేరారు. కొండుగుంట వద్ద గేదెను ఢీకొని గాయపడ్డాడు. స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

### డీజే స్వాధీనం

కోట: మండలంలోని చిట్టేడులో శనివారం వినాయక గ్రామోత్సవం సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసిన ఉత్సవ కమిటీ నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పవన్‌కుమార్ తెలిపారు. అనుమతులు లేకుండా డీజే సౌండ్ ఏర్పాటు చేయడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు డీజే సౌండ్ సిస్టమ్ ఉన్న వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

### దర్జాగా భూ కబ్జా




కూటమి నేత దున్నేసిన ప్రభుత్వ స్థలం

కలువాయి(సైదాపురం): మండలంలోని కొటూరుపల్లిలో సర్వే నంబర్ 80లో లక్షలు విలువ చేసే రెండెకరాల ప్రభుత్వ భూమిని అధికార పార్టీ నేతలు దర్జాగా కబ్జాచేశారు. గ్రామస్తులు శుక్రవారం వినాయకచవితి ఉత్సవాల్లో ఉండగా అర్ధరాత్రి ప్రభుత్వ భూమిని చదునుచేసి దున్నేశారు. నేషనల్ హైవేకి దగ్గరగా ఉండడంతో ఇటీవల భూ కబ్జాలు మండలంలో పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

### కిడ్నీ బాధితులకు వసతులు

చిల్లకూరు: గూడూరు ఏరియా ఆస్పత్రిలో డయాలసిస్ చేయించుకునే కిడ్నీ బాధితులకు వసతులు కల్పించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు ఏరియా ఆస్పత్రిలో శనివారం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలసి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. సూపరింటెండెంట్ షరీనా పాల్గొన్నారు.

### నిబద్ధతతోనే మంచిపేరు



తహసీల్దార్‌ను సత్కరిస్తున్న సబ్ కలెక్టర్

చిట్టమూరు: ఎంతో నిబద్ధతతో పనిచేస్తేనే మంచి పేరు వస్తుందని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన తెలిపారు. మండల కేంద్రంలో తహసీల్దార్‌గా పని చేసి సతీష్‌కుమార్ శనివారం ఉద్యోగ విరమణ పొందడంతో ఆయనక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 35 ఏళ్ల రెవెన్యూశాఖలో పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, కోట, చిల్లకూరు, తహసీల్దార్లు జేజేరావు, శ్రీనివాసులు, డీటీ నరేష్, రీ సర్వే డీటీ నిరంజన్ పాల్గొన్నారు.

### సీఐగా ఉద్యోగోన్నతి

నాయుడుపేటటౌన్: ఎస్‌ఐగా పనిచేస్తూ సీఐగా ఉద్యోగోన్నతి పొందిన టీ వెంకటరమణ అలియాస్ గబ్బర్ సింగ్‌కు శనివారం సాయంత్రం స్థానిక యువత, నాయకులు శాలువలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

### చికెన్ ధరలు 31-8-2025

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

| | | |
|---|---|---|
| బ్రాయిలర్ లైవ్ | : | 120 |
| లేయర్ లైవ్ | : | 123 |
| బ్రాయిలర్ చికెన్ | : | 220 |
| బ్రాయిలర్ స్కిన్ లెస్ | : | 242 |
| లేయర్ చికెన్ | : | 210 |

# రోడ్డూ లేదు.. గూడూ లేదు

- కనీస వసతులూ కరువే
- సమస్యలతో సతమతమవుతున్న కుమ్మరి కండ్రిగ ఎస్టీ కాలనీవాసులు

దొరవారిసత్రం : నేటికీ ఆ కాలనీలో సరైన గూడు లేదు. అస్తవ్యస్తంగా రోడ్డు మార్గం, వీధులు ఉన్నాయి. పిల్లలకు అవసరమైన బడి, చిన్న పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం అందుబాటులో లేదు. ఇక్కడ నివసిస్తున్న 45 కుటుంబాలకు ఎలాంటి సాగు భూములు లేకపోవడంతో వ్యవసాయ సీజన్‌లో పనులు ఉంటే సరి లేకపోతే చుట్టు పక్కల గ్రామాల్లోని చెరువుల్లో చేపలను వేటాడి ఎంతో కష్టంగా జీవనం సాగిస్తున్నారు.

**వెంటాడుతున్న సమస్యలు**

మండలంలోని శ్రీధనమల్లి పంచాయతీ కుమ్మరికండ్రిగ ఎస్టీ కాలనీ పంట పొలాల మధ్య ఉంది. సూళ్లూరుపేట–కోట ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ కాలనీలో గత కొన్నేళ్లుగా వివిధ సమస్యలు తిష్ట వేయడంతో కాలనీ ప్రజల ఇబ్బందులు అంతా ఇంతాకాదు. సుమారు 30 ఏళ్ల కిందట ఇక్కడ ఉన్న 25 కుటుంబాలకు పక్కాగృహాలు నిర్మించారు. మళ్లీ ఎవరికీ కూడా ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయకపోవడంతో ఒక్కో ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొన్ని కుంటుంబాలు పూరి పాకల్లోనే మగ్గుతున్నాయి. గతంలో నిర్మించిన పక్కాగృహాలన్నీ కూడా శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కాలనీలో 45 కుటుంబాలకు గాను 200 మంది పైగా జీవిస్తున్నారు. వీరందరూ సీజన్‌లో వ్యవసాయ పనులు, చెరువుల్లో చేపలు వేటాడి జీవనం సాగిస్తుంటారు. ఈ కాలనీలో ఏఒక్కరికీ సెంటు సాగు భూమి లేదు. సాగు భూమి చూపాలంటూ రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు విన్నవించుకున్నా ఎవరూ కూడా కనికరం చూపలేదని వాపోయారు. పక్కాగృహాలు మంజూరు చేయాలని అర్జీలు ఇచ్చినా తమ సమస్యలను పట్టించుకోలేదని కాలనీ వాసులు తెలిపారు.

**దూరాభారంగా చదువులు**

కుమ్మరికండ్రిగ కాలనీలో 10 మంది విద్యార్థులపై బడి ఉన్నప్పటికీ స్థానికంగా బడి లేదు. అంగన్‌వాడీ పిల్లలు పది మంది ఉన్నా కాలనీలో కేంద్రం లేకపోవడంతో వారికి అందాల్సిన పౌష్టికాహారం సక్రమంగా అందడంలేదు. కాలనీ విద్యార్థులు అందరూ కాలి నడకన రెండు కిలోమీటర్లు దూరంలో ఉన్న శ్రీధనమల్లిలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. భారీ వర్షాలు కురిస్తే మాత్రం రోడ్డు అంతా వర్షం నీటితో నిండిపోతుంది. దీంతో విద్యార్థులు బడికి వెళ్లలేని దుస్థితి ఏర్పడుతుందని కాలనీ వాసులు తెలియజేశారు. పదేళ్ల కింట పిల్లల కోసం మినీ అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేసి ఎత్తివేశారు. దీంతో పిల్లలందరూ వీధుల్లో సంచరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు.



కుమ్మరికండ్రిగ ఎస్టీ కాలనీలో శిథిలావస్థకు చేరిన పక్కాగృహాలు



పక్కాగృహాల్లేక పూరి పాకల్లోనే నివాసం



అధ్వాన్నంగా ఉన్న కుమ్మరికండ్రిగకు వెళ్లే దారి



కాలనీ వీధుల్లో సంచరిస్తున్న అంగన్‌వాడీ పిల్లలు

### సేవతోనే గుర్తింపు



సన్మానం అందుకుంటున్న మధుమోహన్‌దాస్

పెళ్లకూరు: ఉద్యోగ బాధ్యతలను సేవా దృక్పథంతోనూ, అంకితభావంతోనూ పూర్తి చేయడం వల్ల సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి మధుమోహన్‌దాస్ శనివారం ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.

### అంత్యక్రియలకు సాయం

దక్కిలి: మండలంలోని నరసనాయుడు పల్లెకు చెందిన నాగూరు నరసింహులు శనివారం ఉదయం మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న దక్కిలి వైఎస్సార్‌సీపీ నాయకులు మాదిరెడ్డి మునిరామిరెడ్డి నరసింహులు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు.

### కలప వేలానికి చర్యలు

చిట్టమూరు: మండల పరిధిలోని ఈశ్వరవాక చెరువు కట్టపై ఉన్న వేప చెట్లు వేలం పాట నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీఓ మనోహర్ గౌడ్ శనివారం పేర్కొన్నారు. ఈశ్వరవాక గ్రామస్తుల విన్నపం మేరకు ఎంపీడీఓ సెప్టెంబర్ 3న వేలం పాట నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.

# కోలాహలం.. నిమజ్జనోత్సవం



చిల్లకూరు: గూడూరు షాదీ మంజిల్ వద్ద కరెన్సీ దండతో కను విందు చేస్తున్న వినాయకుడు



నాయుడుపేట : ఊరేగింపుగా తరలిపోతున్న బొజ్జ గణపతి

దొరవారిసత్రం/రాపూరు/చిల్లకూరు/నాయుడుపేటటౌన్: చవితి వేడుకల్లో భాగంగా శనివారం వినాయకుని నిమజ్జనోత్సవం కోలాహలంగా సాగింది. దొరవారి సత్రంలో ఉట్టి ఉత్సవం నిర్వహించారు. తూపులపాళెం బీచ్‌లో విగ్రహాలను నిమజ్జనం చేశారు. చిల్లకూరులో కరెన్సీనోట్ల హారంతో గణపయ్య ఆకట్టుకున్నారు. నాయుడుపేట పట్టణంలోని రాజగోపాలపురంలో గణేశుడి లడ్డూకు వేలం పాట నిర్వహించారు. పలుచోట్ల అన్నదానాలు, సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం గణపయ్య నిమజ్జనానికి బయల్దేరారు.



నాయుడుపేట : వేలంలో గణేశుడి లడ్డూను దక్కించుకున్న భక్తులు



నాయుడుపేట : శెట్టిపల్లి వారి వీధిలో అన్నదానం చేసిన నిర్వాహకులు



చిల్లకూరు: అన్నదానం చేస్తున్న ఎల్లసిరి గోపాల్‌రెడ్డి



రాపూరు: శివాలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు



దొరవారిసత్రం: అక్కరపాక ఎస్సీ కాలనీలో ఉట్టి కొడుతున్న యువత



దొరవారిసత్రం: తనియాలి నుంచి ట్రాక్టర్‌లో నిమజ్జనానికి తరలిపోతున్న వినాయకుడు

## వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీల నియామకం

తడ: మండలంలోని వైఎస్సార్ సీపీ విభాగాలకు అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. ఆ మేరకు యూత్ అధ్యక్షునిగా తిరుమలైరెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలిగా సులోచన, రైతు విభాగం చంద్రశేఖర్‌రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ విభాగాలకు పురుషోత్తం, రవికుమార్, గునపాటి రాజెయ్య, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ సెల్‌కి సయ్యద్ సర్దార్, జాన్ శశికుమార్, విద్యార్థి, పంచాయతీరాజ్, చేనేత విభాగాలకు దేవకుమార్, మునిరత్నంరెడ్డి, గుణశేఖర్‌ను నియమించారు. వైఎస్సార్‌టీయూసీ – దొరైరెడ్డి, అంగన్‌వాడీ –కాంచన, పబ్లిసిటీ – రమేష్, కల్చరల్– భాస్కర్, సోషల్ మీడియా – దిలీప్ నియమితులయ్యారు. బూత్– ప్రభు, దివ్యాంగులు – చంద్రబాబు, వలంటీర్ – షాకీర్, గ్రీవెన్స్–వరప్రసాద్, వాణిజ్య – చంద్రశేఖర్‌ను నియమించారు. ఆర్‌టీఐ – జేడీ రాజు, ఐటీ–విశ్వనాథన్, ఇంటలెక్చువల్ – రాజేష్, లీగల్ సెల్– నత్తం శ్రీనివాసులు, ఆర్టిసన్ – పూండి వినోద్‌ను నియమించారు.

ఓజిలి: మండల మహిళా విభాగం అధ్యక్షురాలు పిండుకూరు మౌనికారెడ్డి, యువత బీ పృథ్వీకుమార్ యాదవ్, రైతు విభాగం – వీ నారాయణరెడ్డి, బీసీ సెల్ –ఎం రామయ్య, ఎస్సీ సెల్ – జే చంద్రా, ఎస్టీ సెల్ –మేకల లక్ష్మయ్య, మైనారిటీ–ఎస్‌కే జానీబాషా, క్రిస్టియన్ జీ పోలయ్య, విద్యార్థి జే మహేంద్ర, పంచాయతీరాజ్ –ఏ రాజారెడ్డి, చేనేత – వై పెంచలయ్య, అంగన్‌వాడీ – వై ప్రమీల, వైఎస్సార్‌టీయూ –సీహెచ్ తిరుపాలయ్య, పబ్లిసిటీ – కే ప్రభాకర్‌రాజు, కల్చరల్ – ఎస్ సునీల్‌వర్మ, సోషల్ మీడియా –బీ విక్కీయాదవ్, బోత్ కమ్యూనిటీ –బీ గోపీనాథ్, దివ్యాంగులు – పీ భాస్కర్‌రావు, వలంటీర్ – జీ సుకుమార్‌రాజు, గ్రీవెన్స్ – ఎస్‌డీ ఆజ్మతుల్లా, వాణిజ్య– వీ శ్రీనివాసులు, ఆర్‌టీఐ – పీ ప్రసాద్, ఐటీ– ఎన్ శ్రీహరి, ఇంటెలెక్చువల్ – వై సన్యాశయ్య, ఆర్టిషన్ – ఆర్ సురేష్ నియమితులయ్యారు.

పెళ్లకూరు: మండల యూత్‌వింగ్ ప్రెసిడెంట్‌గా సాగి జితేంద్ర, మహిళా విభాగం పిల్లా శైలజా, రైతు విభాగం ఓడూరు రాజారెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, క్రిస్టియన్ సెల్ విభాగాలకు గెంజి ధయాకృష్ణ, మల్లాం సురేష్, తుపాకుల చిరంజీవి, మహ్మద్ మజూఫ్, వెడిచర్ల దానియేల్ బాబు, స్టూడెంట్ వింగ్ మద్దూరు చందు, పంచాయతీ రాజ్ వింగ్ అనుకోలు చెంచురామయ్య, చేనేత విభాగం పుట్టు యోగేశ్వరయ్య, వైఎస్సార్ టీయూసీ పసల వెంకటయ్య, అంగన్‌వాడి వింగ్ మల్లాం సునీత, పబ్లిసిటీ విభాగం చిరంజీవి, సోషల్‌మీడియా విభాగం మూరతొట్టి గణేష్, బూత్ కమిటీ వింగ్ దువ్వూరు సతీష్‌రెడ్డి, లీగల్ సెల్ తూముల కోటి తదితర 23 విభాగాలకు చెందిన మండల స్థాయి కమిటీని నియమించారు.

## హక్కులపై అవగాహన అవసరం

చిల్లకూరు : ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. మండలంలోని తొణుకుమాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో శనివారం సివిల్ రైట్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ త్రివిక్రమ్ భూపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీలను అవమానపరిచినా, వారిపై దాడులకు పాల్పడినా కఠినమైన శిక్షలు ఉన్నాయని, అయితే ఆ చట్టాలను దుర్వినియోగం చేయకూడదని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అట్రాసిటీ సభ్యులు, న్యాయవాది అరవ పార్వతయ్య, ఆర్‌ఐ పూర్ణ పాల్గొన్నారు.

**పౌరహక్కుల రక్షణ బాధ్యత అధికారులదే**

ఓజిలి: ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అతి గొప్పవరం పౌర హక్కులని, ప్రతి పౌరుడికి న్యాయం చేయాలిందే అధికారులేనని తహసీల్దార్ పద్మావతి పేర్కొన్నారు. మండలంలోని ఆర్మేపాడు ఎస్టీ కాలనీలో గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న గాంధీ

వెంకటగిరి రూరల్: చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు గాంధీ పేర్కొన్నారు. పట్టణంలోని టిడ్కో గృహాల వద్ద చట్టాలపై అవగాహన కల్పించారు.

కోట: రాజ్యాంగం ప్రసాదించిన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ జయజయరావు విద్యార్థులకు సూచించారు. శనివారం స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు.

## డంపింగ్ యార్డు వివాదం

సూళ్లూరుపేట రూరల్ : సూళ్లూరుపేట మున్సిపాలిటీకి నూతనంగా కేటాయించిన డంపింగ్ యార్డుపై శనివారం వివాదం రేగింది. పట్టణంలోని డంపింగ్ యార్డు జాతీయ రహదారిపై కాళంగి నది గట్టుపై ఉంది. నదీజలాలు కలుషితంగా మారుతుండడంతో మండల పరిధిలోని పెమిటిపాడు గ్రామం వద్ద 10 ఎకరాల ప్రభుత్వ భూమిని మున్సిపాలిటీ అధికారులకు అప్పగించారు. అయితే ఈ స్థలంలో చెత్త డంపిగ్‌కు వెళ్తున్న మున్సిపాలిటీ సిబ్బందిని పెరిమిటిపాడు గ్రామస్తులు అడ్డుకున్నారు. దీంతో మున్సిపాలిటీ అధికారులకు గ్రామస్తులకు మధ్య వివాదం చెలరేగింది. దీంతో తహసీల్దార్ గోపినాథ్ రెడ్డి వెంటనే అక్కడకు చేరుకుని డంపింగ్ యార్డుపై పునఃపరిశీలన చేస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.



మున్సిపాలిటీ సిబ్బందిని అడ్డుకున్న గ్రామస్తులు

## వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

వెంకటగిరి రూరల్: వైఎస్సార్ సీపీ మండల, మున్సిపల్ కమిటీలను నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. అందులో భాగంగా ప్రతి మండలానికి ఇద్దరు ఉపాధ్యక్షులు, ముగ్గురు జనరల్ సెక్రటరీలు, ఒక కోశాధికారి, ఐదుగురు కార్యదర్శులు, 15 మంది ఈసీ సభ్యులను నియమించారు.

వెంకటగిరి మున్సిపాలిటీ ఉపాధ్యక్షులుగా కల్లు సతీష్, కె వెంకటసుబ్బయ్య, జనరల్ సెక్రటరీలుగా ఎస్ మధుసూదన్, సీహెచ్ యోగానంద, బి మల్లిరెడ్డి, కోశాధికారిగా ఎస్ రోహిత్ కుమార్ నియమితులయ్యారు.

వెంకటగిరి మండల ఉపాధ్యక్షులుగా జి రాజేశ్వర రెడ్డి, శ్రీరామ్ దివ్య, జనరల్ సెక్రటరీలుగా మనమాస మల్లికార్జున్, అక్కుపల్లి నాగరాజు, తోట బుజ్జిబాబు, కోశాధికారిగా టి రవీంద్రరెడ్డిని నియమించారు.

రాపూరు: మండల ఉపాధ్యక్షులుగా ఎస్‌కే గౌస్‌పీర్, గోలి శ్రీనివాసులనాయుడు, జనరల్ సెక్రటరీలుగా నలవడ్ల గోపాల్‌రెడ్డి, అందిన వెంకటరమణారెడ్డి, వంకివోలు ఉమామహేశ్వరరెడ్డి, కోశాధికారిగా తాతిరెడ్డి రాఘవరెడ్డి నియమితులయ్యారు.

దక్కిలి: మండల ఉపాధ్యక్షులుగా ఓజిలి ఆంజనేయులు, పాటేళ్ల వెంకటరమణయాదవ్, జనరల్ సెక్రటరీలుగా డి ప్రసాద్, ఎస్ పెంచల నరసింహులు, ఎం మహేంద్ర, ట్రెజరర్‌గా జడపల్లి జానకిరామయ్యను నియమించారు.

సైదాపురం: మండల ఉపాధ్యక్షులుగా రావురు మాలకొండారెడ్డి, ఎస్ రామ్‌గోపాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఏ రాజశేఖర్, బి శివకుమార్, ఎం సుధాకర్, ట్రెజరర్‌గా లావొకు వెంకటరమణయ్యను నియమించారు.

బాలాయపల్లి మండల ఉపాధ్యక్షులుగా వై కృష్ణయ్య, వి వెంకటరమణారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బి రామయ్య, వి.హరికృష్ణారెడ్డి, ఎస్ సురేష్, ట్రెజరర్‌గా కె రాజారెడ్డి నియమితులయ్యారు.

కలువాయి మండల ఉపాధ్యక్షులుగా నప్ప రాఘవేంద్ర, ఎస్ కృష్ణ, జనరల్ సెక్రటరీలుగా ఎస్ మోహన్‌రెడ్డి, ఉప్పు రామయ్య, ఎం పెంచలమ్మ, ట్రెజరర్‌గా షేక్ ఖాజా రసూల్‌ను నియమించారు.

## రెండో రోజూ రిలే దీక్షలు

సూళ్లూరుపేట : స్థానిక ఆర్టీసీ డిపోలో వీ పద్మ అనే కండక్టర్‌ను అక్రమంగా సస్పెండ్ చేయడంపై డిపో ఎదురుగా రిలే నిరాహార దీక్షలు రెండో రోజు శనివారం కూడా కొనసాగాయి. పద్మకు మద్దతుగా శనివారం వి.పుష్పలత, ఆర్ గౌరి, ఎస్ కుసుమ, సీహెచ్ జాలమ్మ, ఎం శ్రీనివాసులు, సీహెచ్ సుధాకర్ శనివారం రిలే నిరాహార దీక్షలో కూర్చుని నిరసన తెలియజేశారు. అక్రమంగా సస్పెండ్ అయిన పద్మను మళ్లీ విధుల్లోకి తీసుకునే వరకూ ఈ నిరసన కార్యక్రమాలు ఆగవని డిపోలోని ఎన్‌ఎంయూ నాయకులు చెప్పారు.

## కాపులూరు సర్పంచ్‌గా సంగీతం సుబ్రహ్మణ్యం



నాయుడుపేటటౌన్: కాపులూరు పంచాయతీ సర్పంచ్‌గా సంగీతం సుబ్రహ్మణ్యంను అధికారికంగా ఎన్నిక చేసినట్లు ఎంపీడీఓ సురేష్ బాబు శనివారం వెల్లడించారు. కాపులూరు సర్పంచ్‌గా ఉన్న బుదూరు భూదేవమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఉప సర్పంచ్‌గా ఉన్న సంగీతం సుబ్రహ్మణ్యంను వార్డు సభ్యుల సహకారంతో అధికారికంగా సర్పంచ్‌గా ఎన్నిక చేసినట్లు కార్యదర్శి గోవిందయ్య తెలిపారు.

## లడ్డూ అధరహో



స్వామివారి లడ్డూను వేలం వేస్తున్న నిర్వాహకులు

దక్కిలి : మండలంలోని మాటుమడుగులో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేశుడి ఉత్సవాలు మూడు రోజులు పాటు వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి వారి ఊరేగింపు సందర్భంగా గణేష్ లడ్డూను గ్రామంలో వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో లడ్డూ గతేడాది రూ.1.26 లక్షలు పలకగా ఈ ఏడాది 11 కిలోల స్వామి వారి లడ్డూ రూ.2.21 లక్షలు పలికింది. ఆ గ్రామానికి చెందిన తాళ్లూరు కృష్ణయ్య పాట దక్కించుకున్నారు.